# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 5, డిసెంబరు, 2014

డిసెంబర్ 6న హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవానిన పురస్కరించుకొని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి నిత్యం విధుల్లో అంకితభావంతో పనిచేస్తున్న హోంగార్డుల పట్ల ప్రభుత్వం అత్యంత ఉదారంగా వ్యవహరిస్తుందని ప్రకటించారు. దీర్ఘకాలంగా ఉన్న హోంగార్డుల డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు ప్రకటించారు. డిజిపి అనురాగ్‌శర్మ, ఐజి (ఇంటలిజెన్స్) శివధర్ రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి నాగిరెడ్డి తదితరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 16 వేల మంది హోంగార్డుల వేతనాన్ని 9 వేల నుండి 12 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది బడ్జెట్ ఇప్పటికే పూర్తయినందున వచ్చే ఏడాది బడ్జెట్‌లో పొందుపరిచి 2015 ఏప్రిల్ మాసం నుండి పెంచిన జీతాలు అందించాలని అధికారులను ఆదేశించారు. హోంగార్డులకు మెడికల్ ఇన్సూరెన్సు, ఏడాదికి రెండు డ్రస్సులు, హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో బస్ పాసులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నెలకు రెండు సార్లు పరేడ్ అలవెన్సు పేరిట ఇస్తున్న రూ. 28/- ని 100/- రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం